క్లుప్తంగా

రాజ్యాధికారం వైపు పయనించాలి



మల్హర్: ఒకే కులం, ఒకే సంఘం తెలంగాణ రాష్ట్రం అని, రాబోయే రోజుల్లో బహుజనులను కలుపుకొని రాజ్యాధికారం వైపు పయనించాలని మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు పెండెల సంపత్, జిల్లా ప్రధాన కార్యదర్శి గండు రమేష్, ఉపాధ్యక్షుడు జంగిలి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని తాడిచర్ల గ్రామంలో శనివారం మున్నూరు కాపు సంఘం విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ గ్రామ స్థాయి సంఘాలు పటిష్టం చేయాడానికి మండలాల్లో విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ సత్తయ్య, మండల కమిటీ సభ్యులు రాజబాబు, రాము, నర్సింగం, సాయికుమార్, సంపత్, గట్టయ్య, రవీందర్, లక్ష్మయ్య, నారయణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత



టేకుమట్ల: మండలంలోని అంకుషాపూర్ గ్రామానికి చెందిన గజ్జి ఓదమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం ఆమె కుటుంబ సభ్యులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఆయన వెంట యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, మాదం కొమురయ్య, రమేష్, రాజు, అనిల్, కుమార్, రాజ్‌కుమార్, శివ, తదితరులు ఉన్నారు.

మండల రైతు కమిటీ అధ్యక్షుడిగా రామయ్య



మహాముత్తారం : కాంగ్రెస్ మండల రైతు కమిటీ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గుంపుల రామయ్యను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా హట్కర్ జగన్, మార్క వెంకటేశ్వర్లు, పింగిలి మల్లారెడ్డి, బొడ్డు వెంకటయ్య, లింగమల్ల క్రిష్ణస్వామి, పసుల నాగయ్యలను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శులుగా పంతకాని సారయ్య, గుంటి రమేష్, జాటోత్ ప్రహ్లాద్, మంచినీళ్ల వెంకటయ్య, బాస్క సమ్మయ్య, కాల్వపల్లి లక్ష్మయ్య, గొర్ల రమేష్, నేరల్ల రాజు, కొండగొర్ల బాపు, గడ్డం లింగయ్యను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపనలో బీఆర్ఎస్ నాయకులు



పలిమెల: మండలంలోని ముకునూరు గ్రామంలో కొనసాగుతున్న భూలక్ష్మీ–మాలక్ష్మీ, బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు జక్కు రాజేష్, జవ్వాజి తిరుపతి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో ఉన్న వారిని చల్లగా చూసి, పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని కోరుకున్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు



మొగుళ్లపల్లి: మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై శ్రీధర్ అన్నారు.శనివారం మండల కేంద్రంలో వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనదారులకు బ్రీత్ అన్‌లైజర్ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు ఉండాలన్నారు.

దేశం, రాష్ట్రంలో కాంగ్రెస్‌దే అధికారం

● ములుగు ఎమ్మెల్యే సీతక్క



రమేష్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సీతక్క

ములుగు : త్వరలో జరిగే ఎన్నికల్లో దేశం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీదే అధికారమని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పట్టణ కేంద్రానికి చెందిన నాయకుడు గుండ బోయిన రమేష్ యాదవ్ పట్టణ అధ్యక్షుడు వంగ రవి ఆధ్వర్యంలో పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే సీతక్క సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆమె కండువా కప్పి మాట్లాడారు. కేసీఆర్ పాలనలో పేద ప్రజలకు ఒరిగింది ఏమి లేదని తెలంగాణ వస్తే మన బతుకులు మారుతాయని నమ్మిన ప్రజలను కేసీఆర్ నట్టేట ముంచాడన్నారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్‌రెడ్డి, వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు బండి శ్రీనివాస్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వల్లేపల్లి శివయ్య, జిల్లా నాయకులు చింత నిప్పుల భిక్ష పతి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ షకీల్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గుంటోజు శంకరయ్య సహకార సంఘం డైరెక్టర్ కొడెం బాలకృష్ణ, కిసాన్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఒజ్జల లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్‌లో గెలుపొందిన ములుగు జట్టు

ఏటూరునాగారంలో ఇటీవల జరిగిన టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌లో ములుగు జట్టు గెలుపొందగా శనివారం ఆ జట్టు సభ్యులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి తీసుకొచ్చి సీతక్కతో కప్‌ను అందుకున్నారు. వంగ రవి యాదవ్ యువసేన టీంను శాలువాతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడుగుమ్మడి సో మయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బై రెడ్డి భగవాన్‌రెడ్డి, వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు బండి శ్రీనివాస్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వల్లేపల్లి శి వయ్య, పట్టణ అధ్యక్షులు వంగ రవి యాదవ్, జిల్లా నాయకులు చింత నిప్పుల భిక్షపతి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ షకీల్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గుంటోజు శంకరయ్య, సహకార సంఘం డైరెక్టర్ కొడెం బాలకృష్ణ, కిసాన్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఒజ్జల లింగయ్య, మాజీ వార్డు సభ్యులు ఓం ప్రకాష్, ఓరుగంటి అనిల్, జాఫర్, తదితరులు ఉన్నారు.



కప్ గెలిచిన సభ్యులను సన్మానిస్తున్న సీతక్క

ఏటూరునాగారంలో బోనాల పండుగ



బొడ్రాయి వద్దకు డప్పుచప్పుళ్లతో బోనాలతో వెళ్తున్న మహిళలు



ముత్యాలమ్మ చెట్టు వద్ద భక్తుల మొక్కులు



బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఆర్టీసీ ఆర్ఎం

ఏటూరునాగారం : బొడ్రాయి 11వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం గ్రామంలోని బొడ్రాయి, ముత్యాలమ్మకు బోనాలను ఇంటి ఆడబిడ్డలు సమర్పించారు. దీంతో బొడ్రాయి, ముత్యాలమ్మ ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి. ఇంటిదగ్గర జోడు బోనాలను బెల్లం అన్నం, పులుగ అన్నంతో తయారు చేసుకొని డప్పుచప్పుళ్లతో ముత్యాలమ్మకు ప్రథమంగా సమర్పించారు. అనంతరం మేకలు, కోళ్లను బలిచ్చారు. అనంతరం బొడ్రాయికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు యల్లప్రగడ రాధాకృష్ణశర్మ భక్తులు తెచ్చిన బోనాలను అమ్మవారికి నైవేద్యంగా అందజేశారు. గ్రామంలోని మ హిళలు బోనాలతో పెద్ద ఎత్తున కదలిరావడంతో పండుగ వాతావరణం నెలకొంది. అలాగే నైవేద్యాలను అమ్మవారికి సమర్పించి తీర్థప్రసాదాలను భక్తులు స్వీకరించారు.

ఆర్టీసీ ఆర్ఎం ప్రత్యేక పూజలు

ఏటూనాగారం గ్రామానికి చెందిన ఆర్టీసీ ఆర్ఎం శ్రీలత శనివారం బొడ్రాయికి మొక్కులు సమర్పించారు. చీరె, సారెలను సమర్పించి కట్న కానుకలు అందజేశారు.

ముత్యాలమ్మకు వెండి కళ్లు బహూకరణ

స్థానిక ముత్యాలమ్మకు వెండి కళ్లను బంగారు షాపు యజమాని రంగోజు నరేష్‌చారి దంపతులు బహూకరించారు. కార్యక్రమంలో పోగుల లక్ష్మీనా రాయణ, జాస్తి శ్రీకాంత్, సప్పిడి రాంనర్సయ్య, దీన బంధుస్వామి, పిట్టల శ్రీనివాస్, కత్తెర శ్రీని వాస్, అలువాల శ్రీనివాస్, కుమార్, యాదగిరి, సంతోష్, జయంత్, శ్రీకర్, రమేష్, వెంకట్, కాళ్ల రామకృష్ణ, శివకుమార్, రఘు, రాజేష్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



మంగపేట : కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దివ్యాంగులు



వెంకటాపురం(కె): కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దివ్యాంగులు



చిట్యాలలో..



భూపాలపల్లిలో..



మొగుళ్లపల్లిలో..

వెంకటాపురం(కె): దివ్యాంగుల పెన్షన్ రూ. 4,116 లకు సీఎం కేసీఆర్ పెంచడాన్ని హర్షిస్తూ శనివారం మండల కేంద్రంలో కేసీఆర్ చిత్ర పటానికి దివ్యాంగులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుల సంఘం మండల అధ్యక్షులు చిటిమల్ల ప్రసాద్ మాట్లాడుతూ దివ్యాంగుల కష్టాలను ఎరిగి వారి సంక్షేమం కోసం కృషి చేస్తున్న కేసీఆర్‌ను కొనియాడారు.కార్యక్రమంలో చిడెం తిరుపతి స్వామి, కోలా నాగేందర్, ప్రసాద్, భాస్కర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

మంగపేట : మండలంలోని కమలాపురంలో వికలాంగుల పోరాట సమితి మండల అధక్షుడు ఇండ్ల నర్సింహారావు ఆధ్వర్యంలో దివ్యాంగులకు పెన్షన్ పెంచడాన్ని హర్షిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి శనివారం పాలాభిషేకం చేశారు. గ్రామంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద నిర్వహించిన పాలాభిషేకంలో సుమారు 50 మంది దివ్యాంగులు పాల్గొని కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామకమిటీ అధ్యక్షుడు తుక్కాని శ్రీనివాస్, మంగపేట ఎఫ్ఎస్‌సీఎస్ డైరెక్టర్ లక్ష్మణ్‌రావు, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, గోపి, తిరుపతి, లక్ష్మి, పార్వతి పాల్గొన్నారు.

చిట్యాల: దివ్యాంగులకు అదనంగా వెయ్యి రూపాయల పెన్షన్ పెంచడాన్ని హర్షిస్తూ మండల కేంద్రంలో దివ్యాంగులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి శనివారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ దావు వినోద, జెడ్పీటీసీ గొర్రె సాగర్‌లు హాజరై మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి కోసం కేసీఆర్ కృషి చేస్తున్నాడని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ.రాజ్ మహ్మద్, సర్పంచ్ పుట్టపాక మహేందర్, ఎంపీటీసీ జంబుల తిరుపతి, కట్టికోళ్ల రమేష్, నాయకులు తిరుపతి, స్వామి, సుమన్, రమణాచారి, కట్కూరి రాజేందర్, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు సీఎం కేసీఆర్ అండ

భూపాలపల్లి: సీఎం కేసీఆర్ దివ్యాంగులకు అండగా నిలుస్తున్నారని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్ అన్నారు. దివ్యాంగుల పెన్షన్‌ను రూ. 4,116 అందిస్తామని హామీ ఇవ్వడాన్ని హర్షిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: వికలాంగుల పెన్షన్‌ను జూలై నుంచి రూ.4,116 అందిస్తానని కేసీఆర్ ప్రకటించడంతో మండల కేంద్రంలో శనివారం కేసిఆర్ చిత్రపటానికి బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో పాలబిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా జెడ్పీటీసీ జోరుక సదయ్య మాట్లాడుతూ కేసీఆర్ పాలన అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, సర్పంచ్ మోటె ధర్మారావు, వైస్ ఎంపీపీ పోల్నేని రాజేశ్వర్‌రావు, ఎంపీటీసీ ఎర్రబెల్లి వనిత పున్నంచందర్‌రావు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వికంలాగులు తదితరులు పాల్గొన్నారు.

14న మెగా రక్తదాన శిబిరం

భూపాలపల్లి అర్బన్: రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 14న ఐటీ మాస్టర్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు సొసైటీ చైర్మన్ వేముల శంకర్ శనివారం ప్రకటనలో తెలిపారు. సేకరించిన రక్తం యూనిట్లను ఎంజీఎం, స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రులకు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల వారు రక్తదాన శిబిరంలో పాల్గొని ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని అందించాలని కోరారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి, తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు, గర్భిణులకు ఉపయోగపడుతుందన్నారు. రక్తదానం చేసే వారు 95427 36524, 95428 36524, 95429 36524 నంబర్లకు ఫోన్ చేయాలన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన తప్పనిసరి

ములుగురూరల్ : సమాజంలో ప్రతి ఒక్కరికి హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన తప్పనిసరి అని పస్రా సర్పంచ్ ముద్దబోయిన రాము అన్నారు. గ్రామంలో చైల్డ్ ఫండ్ ఇండియా వర్కర్ స్కీం ఆధ్వర్యంలో సంపూర్ణ సురక్ష ఎయిడ్స్ అవగాహన, హెల్త్ క్యాంప్‌ను శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన సర్పంచ్ మాట్లాడుతూ అవగాహన పెంచుకోవడం వలన ఎయిడ్స్ బారి నుంచి ప్రతి ఒక్కరిని కాపాడుకోవచ్చన్నారు. వ్యాధితో ఉన్న తల్లితో పాటు బిడ్డ హెచ్ఐవీ బారి నుంచి కాపాడవచ్చన్నారు. ఆరోగ్యం పట్ల ఏదైనా సందేహాలు ఉంటే రక్తపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గ్రామంలోని సంపూర్ణ సురక్షా ఆరోగ్యకేంద్రం సేవలను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ములుగు ఐసీటీసీ కౌన్సిలర్ కుమార్‌సింగ్, ఏఎన్ఎం సరోజన, నాగమణి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సర్పంచ్ రాము

ఔటర్ రింగ్ రోడ్డుతో మరింత అభివృద్ధి

● ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

భూపాలపల్లి: ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణంతో పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు.స్థానిక మున్సిపాలిటీ కార్యాలయ సమీపంలో రోడ్లు, భవనాల శాఖ ఎస్ఈ కార్యాలయాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం భూపాలపల్లి ఔటర్ రింగ్‌రోడ్డు మ్యాప్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గణపురం మండలంలోని కర్కపల్లి నుంచి భూపాలపల్లి పట్టణంలోని బాంబులగడ్డ వరకు 22 కిలోమీటర్ల మేరకు ఔటర్‌రింగ్ నిర్మాణం చేపడుతామన్నారు. సుమారు 137 ఎకరాల భూమి ఓఆర్ఆర్‌కి కేటాయించేలా అధికారులు చర్యలు చేపడుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణిసిద్ధు, వైస్‌చైర్మన్ కొత్త హరిబాబు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ఓఆర్ఆర్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

రేషన్ బియ్యం పట్టివేత

గార్ల : మండలంలోని దుబ్బతండాకు చెందిన వాసం ముత్తయ్య ఇంట్లో నిల్వ చేసిన 3 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై జానోత్ వెంకన్న తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. ముత్తయ్య గ్రామంలో తక్కువ రేటుకు రేషన్ బియ్యాన్ని ప్రజల నుంచి కొనుగోలు చేసి బ్లాక్ మార్కెట్‌లో ఎక్కువ ధరకు అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా సమాచారం అందడంతో పోలీసులు దాడి చేశారు.

రుణపథకంలో గీత కార్మికులను చేర్చాలి

నర్సంపేట : బీసీ కుల వృత్తులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న రూ.లక్ష రుణ పథకంలో గీత కార్మికులకు సైతం చేర్చాలని గౌడ జన హక్కుల పోరాట మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద శనివారం రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రమాదాలతో కుల వృత్తిని నిర్వహించే మొదటి వర్గం గౌడ కులస్తులు అన్నారు. కార్యక్రమంలో మోకు దెబ్బ నాయకులు గంప రాజేశ్వర్, గొడిశాల సదానందం, శ్రీనివాస్, సారయ్య, ఐలు మల్లు, సంతోష్, జూలూరి హరిప్రసాద్ పాల్గొన్నారు.

హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంలో నిర్లక్ష్యం

గార్ల : మండలంలోని పాకాల ఏటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంలో ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బీఎస్పీ మండల అధ్యక్షుడు అజ్మీరా వెంకన్న తెలిపారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ సమస్యను మండలంలో ప్రధానమైనదిగా చెప్పారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉందన్నారు. నిర్మాణం విషయాన్ని జిల్లా మంత్రికి, ఎంపీకి, ఎమ్మెల్యేకు, మండల ప్రజాప్రతినిధులకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఎన్నికల హామీగానే నిలుస్తోందని ధ్వజమెత్తారు. బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో త్వరలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అజ్మీరా వెంకన్న

అనుమతి లేకుండా వెంచర్లు చేయొద్దు

గూడూరు : ప్రభుత్వ అనుమతులు, లేఔట్ లేకుండా వెంచర్లు చేయొద్దని గ్రామ పంచాయతీ కార్యదర్శి భీమానాయక్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని మానుకోట ప్రధాన ఎన్‌హెచ్ పక్కన కొత్తగా ఏర్పాటైన వెంచర్‌లో ఆయన శనివారం హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయించి మాట్లాడారు. మండల కేంద్రంలో ఇష్టారీతిన కొందరు లేఔట్, జీపీ అనుమతి లేకుండా ప్లాట్లు చేసి విక్రయిస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయని చెప్పారు. రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని తెలిపారు. లేనిపక్షంలో చర్యలు తప్పవన్నారు.



నోటీస్ బోర్డు పెట్టిస్తున్న జీపీ కార్యదర్శి

ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే సుఖ ప్రసవాలు



ఉమకు కేసీఆర్ కిట్ అందజేస్తున్న డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్

గార్ల : ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే సుఖ ప్రసవాలు జరుగుతాయని స్థానిక సీహెచ్‌సీ వైద్యుడు రాజ్‌కుమార్ జాదవ్ తెలిపారు. మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన మల్లు ఉమకు శనివారం తెల్లవారుజామున నార్మల్ డెలివరీ చేశారు. ఆమె మగ శిశువుకు జన్మనిచ్చింది. అనంతరం ఆమెకు డాక్టర్ రాజ్‌కుమార్ కేసీఆర్ కిట్ అందజేసి మాట్లాడారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఎక్కువగా ఆపరేషన్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ డాక్టర్లు నార్మల్ డెలివరీ చేయడంలో ఆసక్తి చూపడం లేదన్నారు. ఆపరేషన్‌తో ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే చేరాలని సూచించారు.

ఏజెన్సీ గౌడ కులస్తులకు రుణాలివ్వాలి



గార్ల : బీసీ కులాల వృత్తిదారులకు రుణ మంజూరు పథకంలో ఏజెన్సీ గౌడ కులస్తులకు రుణాలివ్వాలని కల్లుగీత కార్మిక సంఘం మండల నాయకులు మండ రవి, కోల కుమార్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శని వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏజెన్సీ మండలాల్లోని గౌడ కులస్తుల సంక్షేమాన్ని విస్మరిస్తోందని చెప్పారు. గౌడ కులస్తులకు రుణం సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న గార్లలో భారీ ప్రదర్శన నిర్వహిస్తామన్నారు. ప్రదర్శనను విజయవంతం చేయాలని గౌడ కులస్తులను కోరారు. సమావేశంలో నాయకులు కత్తి సత్యం, తాళ్లపల్లి కృష్ణ, తోడేటి శ్రీను, టి విజయ రాముడు, టి.రవి, నాగరాజు, ఈశ్వర్‌లింగం తదితరులు పాల్గొన్నారు.